క్లుప్తంగా

పొగాకులో సస్యరక్షణ చర్యలు పాటించాలి

కొండపి(సింగరాయకొండ): పొగాకులో సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడి పొందవచ్చని కొండపి వేలం కేంద్రం అధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు. కొండపి మండలం చోడవరం గ్రామంలో శుక్రవారం పొగాకు రైతులకు నర్సరీ, ఎరువులు, నీరు పారుదల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఎన్‌నినో ప్రభావం ఎక్కువగా ఉన్నందున ఈ ఏడాది పొగాకు సాగు ప్రారంభం కాలేదన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి రైతు పది మొక్కలు నాటాలని సూచించారు. బోర్డు సభ్యులు బొడ్డపాటి బ్రహ్మయ్య, టి.సాయికుమార్, వివిధ కంపెనీల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

ప్రాధాన్యతగల పనులనే ఎంపిక చేయాలి

సీఎస్‌పురం (పామూరు): ప్రజలకు ఉపయోగకరమైన, ప్రాధాన్యత గల పనులను ఎంపిక చేసి పనులు ప్రారంభించాలని వైఎస్సార్ సీపీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్. బజాజ్ బుజ్జి అన్నారు. కోవిలంపాడులో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు.

వెలిగండ్లలో నా మట్టి- నా దేశం

వెలిగండ్ల: స్థానిక కస్తూర్బా పాఠశాల సమీపంలో మేరి మాటీ-మేరీ దేశ్ లో భాగంగా శుక్రవారం అమృత కలశ యాత్ర ఎంపీడీఓ టి. సుకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీపీ రామన మహాలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి ప్రారంభించారు. జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, ఎస్ఓ సుశీల, వై. నాగూర్ యాదవ్, గంజి రవీంద్ర, బొబ్బా వెంకటరెడ్డి, ఏపీఓ సుబ్బారావు, టీఏ మనోహర్ పాల్గొన్నారు.

ఇ- క్రాప్ తప్పనిసరి

హనుమంతునిపాడు: ప్రతి పంటకు ఇ- క్రాప్ తప్పని సరిగా నమోదు చేయాలని ఏఓ కేవీ రావు అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్‌బీకే సెంటర్‌లో మండల రైతు సలహా మండలి సభ్యులకు, వీఏఏలకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతు సలహా మండలి చైర్మన్ గాండ్ల పర్తి వెంకటేశ్వరెడ్డి, ఏఓ కేవీ రావు, వీఏఏలు ఆంద్రా కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్ని వార్డుల్లో అభివృద్ధి

కనిగిరి రూరల్: దశలవారిగా పట్టణంలోని అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పిస్తామని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని 5వ వార్డు కూచిపుడి పల్లిలో పర్యటించారు. ఇన్‌చార్జి శానటరీ ఇన్స్‌పెక్టర్ చెన్న కేశవులు, మాజీ ఏఎంసీ డైరక్టర్ బొట్టు శ్రీను, సితా రామయ్య పాల్గొన్నారు.


కందుకూరు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి


తూర్పునాయుడుపాలెంలో మందులు పంపిణీ చేస్తున్న వరికూటి అశోక్‌బాబు


లింగారెడ్డిపల్లిలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే బుర్రా

అందరి కోసం జగనన్న ఆరోగ్య సురక్ష


బలిజపాలెంలో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు


పెదగోగులపల్లెలో మెడికల్ కిట్లు అందజేస్తున్న తహసీల్దార్

కందుకూరు: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని కోటారెడ్డినగర్ అర్బన్ హెల్త్ సెంటర్ ఆవరణలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. వైద్య శిబిరానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. ఎమ్మెల్యే మానుగుంట కంటి పరీక్షలు చేయించుకున్నారు. డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ ప్రియంవధ, మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్ పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: ఎంపీడీఓ కె.లలిత, గ్రామ సర్పంచ్ కత్తి మరియ బాబు శుక్రవారం వాలిచర్లలో క్యాంపు ప్రారంభించారు. మాజీ సర్పంచ్‌ల సంఘ అధ్యక్షురాలు గాండ్ల పర్తి అంజిలి ఆదినారాయణ రెడ్డి, తహసీల్దార్ ఎస్.హరిబాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

గుడ్లూరు: ఎంపీపీ పులి రమేష్ దారకానిపాడులో సర్పంచ్ చిత్తారు చెంచమ్మతో కలిసి ప్రారంభించారు.

ఎంపీడీఓ రాజశేఖరరావు, సీహెచ్ఓ భాస్కరరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉలవపాడు: డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి పద్మజ స్థానిక 1వ సచివాలయ పరిధిలో శిబిరాన్ని పరిశీలించారు. ఎంపీడీఓ చెంచమ్మ, ఎంఈఓ ప్రసాదరావు, వైస్ ఎంపీపీ ఫజుల్, ఖాదర్ బాషా, సర్పంచ్ నాగలక్ష్మి, ఎంపీటీసీలు రాధామాధవి, ఫైజున్నీసా పాల్గొన్నారు.

వెలిగండ్ల: ఎంపీపీ రామన మహాలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి పి. రాళ్లపల్లి సచివాలయం పరిధిలో శుక్రవారం జరిగిన క్యాంపును సందర్శించారు. ఎంపీడీఓ టి. సుకుమార్, మెడికల్ కౌన్సిల్ రాష్ట్ర సభ్యులు పెరుగు మురళీకృష్ణ, జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, సర్పంచ్ జి సుదర్శనం, ఎంపీటీసీ సభ్యులు గిద్దా తిరపతమ్మ, కాకర్ల వెంకటేశ్వర్లు, గజ్జల వెంకటరెడ్డి, వై. నాగూర్ యాదవ్, రామన బాస్కర్‌రెడ్డి, మేడం ఆదిరెడ్డి, యెలికా రమణయ్య, టి. నాని, కె. వెంకట్రామయ్య పాల్గొన్నారు.

పామూరు: ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, ఎంపీడీవో ఊట్ల శ్రీనివాసులు బలిజపాలెంలో పరిశీలించారు. ఎంఎల్‌హెచ్‌పీ పి.లావణ్య, ఖాదర్‌బాషా, గట్లా విజయభాస్కర్ రెడ్డి, చప్పిడి అజయ్, కరణం వెంకటరావు, మాటూరి కిషోర్, ఒంటేలు ప్రసాద్, ముప్పారపు జాంబయ్య, సుగుణ, మన్నం మాధవ, కొప్పుల నాగరాజు, యం.మాలకొండయ్య, కొండల రావు పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): తహసీల్దార్ షేక్.నాగూర్‌మీరా, ఎంపీడీవో సీహెచ్.రామచంద్రరావు పెదగోగులపల్లెలో వైద్యశిబిరం నిర్వహించారు. సర్పంచ్ ఎలికపాటి నాగేంద్ర, ఉపసర్పంచ్, మిరియం వెంకటేశ్వర్లు, పెదగోగులపల్లి ఎంఎల్‌హెచ్‌పి శ్రీరామ లక్ష్మీకాంతమ్మ పాల్గొన్నారు.

టంగుటూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరమని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇంచార్జి వరికూటి వరికూటి అశోక్‌బాబు అన్నారు. తూర్పునాయుపాలెం సచివాలయం పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వైద్య శిబిరంలో మాట్లాడారు. జగనన్న 108 సేవలు పునప్రారంభించి, ఆరోగ్య శ్రీ పూర్వ వైభవం తీసుకొచ్చారన్నారు. సీడీపీఓ మల్లీశ్వరి పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన చిన్నారుల పౌష్టికాహారం పరిశీలించారు. ఎంపీడీఓ రత్నజ్యోతి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, దామచర్ల అనీల్, దామచర్ల బుజ్జి, వైద్యులు ప్రసాద్‌బాబు, దివ్య శ్రీ, ప్రదీప్ కుమార్, గౌతమ్, సీహెచ్వో మాతయ్య, ఆశాలు, ఏఎనఎంలు పాల్గొన్నారు.

పొన్నలూరు: జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు చౌటపాలెంలో శుమందులు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, సర్పంచ్ అనుమోలు ప్రసాద్, ఎంపీటీసీ కాద్రగడ్డ నరసింగరావు, పల్లపోలు బాలకోటిరెడ్డి, ఎంపీడీఓ కల్పన, పీహెచ్‌సీ డాక్టర్లు కీర్తి, కల్పన, కృష్ణచైతన్య, పిల్లి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

సింగరాయకొండ: ఊళ్లమిట్ట లోని షాదీ ఖానాలో శుక్రవారం ఎంపీడీఓ షేక్ జమీ ఉల్లా పరిశీలించారు. సర్పంచ్ తాటిపర్తి వనజ, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, షేక్ షకీల, డాక్టర్లు వంశీధర్, కార్డియాలజిస్టు వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి సుశీల, పార్టీ నాయకులు జాన్‌కిషోర్, సవళం కోటేశ్వరరావు, షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

పీసీపల్లి: ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి లక్ష్మక్కపల్లిలో వైద్య శిబిరం పరిశీలంచారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

జరుగుమల్లి: ఎంపీపీ బెల్లం నిర్మల తూమాడులో మందులు పంపిణీ చేశారు. ఎంపీడీఓ కె.జలజాక్షి, మాజీ ఎంపీపీ బెల్లం సత్యన్నారయణ, డీటీ అరుణ, తూమాడు సర్పంచి వాసా విజయలక్ష్మి, వాసా నారాయణరెడ్డి, మౌనిక, డాక్టర్లు గంగా శిరీష, జి.రేష్మి పాల్గొన్నారు.

343 మందికి వైద్య పరీక్షలు

కొండపి(సింగరాయకొండ): కొండపి మండలంలోని మూగచింతలలో శుక్రవారం నిర్వహించిన వైద్య శిబిరంలో 343 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ పి.అనూష తెలిపారు. సర్పంచ్ పోకూరి సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, గుర్రప్పడియ గ్రామ సర్పంచ్ ఆళ్ల సుజాత, బచ్చల కోటేశ్వరరావు, ఆళ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: మండలంలోని లింగారెడ్డిపల్లి సచివాలయంలో శుక్రవారం ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రారంభించారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఎంపీడీఓ జీవీబీ మల్లికార్జునరావు, సర్పంచ్ నాగార్జునరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వైస్ ఎంపీపీ గాలిబోయిన ధనుంజయ్, సంగు సుబ్బారెడ్డి, రంగనాయకులరెడ్డి, ఆదినారాయణరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, సురేష్ రెడ్డి, మాలకొండారెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

వలేటివారిపాలెం: జెడ్పీటీసీ ఇంటూరి భారతి బడేవారిపాలెంలో ప్రారంభించారు. తహసీల్దార్ సుందరమ్మ, ఈఓఆర్డీ సుమంత్, సీడీపీఓ శర్మిస్తా పాల్గొన్నారు.


పి. రాళ్లపల్లిలో పరిశీలిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ


దారకానిపాడులో పరీక్షలు చేస్తున్న వైద్యులు


వాలిచర్లలో మాట్లాడుతున్న ఎంపీడీఓ లలిత, సర్పంచ్ మరియ బాబు


ఉలవపాడు: కంటి వైద్యశిబిరం పరిశీలిస్తున్న డీఎల్‌డీఓ పద్మజ


వలేటివారిపాలెంలో అధికారులు, నాయకులు


పీసీపల్లి: ఆరోగ్య సురక్షకు హాజరైన ప్రజలు


సింగరాయకొండ: పరీక్షలు చేయించుకుంటున్న సర్పంచ్ తాటిపర్తి వనజ


జరుగుమల్లిలో మందులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ నిర్మల


చౌటపాలెంలో మందులు అందజేస్తున్న జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు


మూగచింతలలో అంగన్‌వాడీ కార్యకర్త నుంచి పౌష్టికాహారం తీసుకుంటున్న డాక్టర్ అనూష

ఎస్‌జీఎఫ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


కనిగిరి: క్రీడాకారులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, పీడీ, ఉపాధ్యాయులు


బాస్కెట్ బాల్ జట్టుకు ఎంపికైన మర్రిపూడి విద్యార్థులు


బాస్కెట్ బాల్ జట్టుకు ఎంపికైన పొన్నలూరు విద్యార్థులు

టంగుటూరు/మర్రిపూడి/పొన్నలూరు/జరుగుమల్లి: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో కొండపి నియోజకవర్గంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు.

■ రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపిక చేసిన జిల్లా జట్టులో టంగుటూరు మండలం మర్లపాడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు అండర్-17 విభాగంలో వి.శ్రీనాథ్, ఎం.ఆల్విన్, అండర్-14 విభాగంలో ఎం.అనీల్ వెంకటకుమార్, ఎస్.జగదీష్, ఎల్.చంద్రశేఖర్ స్థానం సంపాదించారని హెచ్‌ఎం ఆదినారాయణ, పీడీ కౌసల్య తెలిపారు.

■ స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు మర్రిపూడి హైస్కూల్‌కు చెందిన యు.వెంకట పవిత్ర, డీ భూమిశ్రీ, సీహెచ్ కల్పన, కబడ్డీ జట్టుకు ఇనుకొల్లు మోహన్‌రెడ్డి ఎంపికయ్యారని హెచ్‌ఎం రెబ్బా వెంకటేశ్వర్లు, పీడీ ఎం.సుహాసిని తెలిపారు.

■ స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి అండర్-14, 17 బాస్కెట్ బాల్ పోటీలకు పొన్నలూరు జెడ్పీ పాఠశాల విద్యార్థులు 17 మంది ఎంపికై నట్లు హెచ్‌ఎం బి.వెంకట్రావు శుక్రవారం తెలిపారు. అండర్-14 జిల్లా బాలికల జట్టులో సీహెచ్ యామిని, వి.చందన, ఎస్.భార్గవి, కె.మధురిమ, కె.మధులత, ఎస్.సవ్యశ్రీ , బాలుర జట్టులో ఎన్.మురళీకృష్ణ, డి హరీష్, జి.శాంతి వర్ధన్, ఎస్.సుశాంత్‌పాల్, అండర్-17 బాలికల జట్టులో కె.భావన, పి.దీప్తి, సీహెచ్ హారిక, బాలుర జట్టులో సీహెచ్ కళ్యాణ్, టి.హేమంత్, ఎన్.శేషుబాబు, జి.కిరణ్ ప్రతిభ కనబరిచారని పీడీ చిరంజీవిరెడ్డి వివరించారు. విద్యార్థులను జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎస్ఎంసీ చైర్మన్ పాలడుగు కోటుబాబు అభినందించారు.

■ రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు కామేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 10 మంది ఎంపికయ్యారని హెచ్‌ఎం ఎల్.అనూరాధ, పీడీ నర్రా కోటేశ్వరరావు తెలిపారు. అండర్ 14 విభాగంలో షేక్ రహీంబాజీ, వై.అజయ్ రాహుల్, ఎం.ఈశ్వర చరణ్, అండరు-17 విభాగంలో ఎన్.మహేష్, ఆర్.ప్రదీప్, సీహెచ్.బాలాజీ, షేక్ మాబు, బాలికల విభాగంలో కె.ప్రవల్లిక, ఈ.బార్గవి, వై.అమృత వర్షిణి ఎంపికయ్యారని వివరించారు.


జూడో పోటీలకు ఎంపికైన కామేపల్లి జెడ్పీ స్కూల్ విద్యార్థులు


కనిగిరి: విద్యార్థినులను అభినందిస్తున్న హెచ్‌ఎం కె. విజయలక్ష్మి


జిల్లా టీంకు ఎంపికైన విద్యార్థులు

సీతారాంపురం విద్యార్థులు ఎంపిక

హనుమంతునిపాడు: మండల పరిధి సీతారాంపురం జిల్లా పరిషత్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు జెల్లి లక్ష్మీదేవి, ఎ. రేఖ జిల్లా టీమ్‌లో అండర్- 14 ఎస్‌జీఎఫ్ గేమ్స్‌లో బాల్ బ్యాట్ మెంటన్ ఆడేందుకు ఎంపికై నట్లు పాఠశాల పీడీ షేక్ జిలానీ బాష గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 12న జరుగుమల్లి మండలం చిలుకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్ 14 సెలెక్షన్ స్కూల్ గేమ్స్ పోటీలు జరిగాయి. వారి ప్రతిభను గుర్తించిన జిల్లా సెలక్షన్ టీమ్ జిల్లా స్థాయి టీంతో అండర్ -14 బాల్ బ్యాట్ మెంటన్ ఆడేందుకు ఎంపికై నట్లు తెలిపారు. హెచ్‌ఎం పద్మావతి, పీడీ జిలాని అభినందించారు.

వెలిగండ్ల: రాష్ట్ర స్థాయి బాల్ బాడ్మింటన్‌కు వెలిగండ్ల జెడ్పీ హైస్కూల్ విద్యార్థి నడిగడ్డ ఖలీద్ ఎంపికై నట్లు పీడీ రామారావు తెలిపారు. నెల్లూరులో రాష్ట్ర స్థాయి బాల్‌బాడ్మింటన్ పోటీల్లో పాల్గొంటారన్నారు. హెచ్‌ఎం బి. రాఘవాచారి, పీడీలు సుమన్, రాజ్యలక్ష్మి, పీఈటీ రామకృష్ణ అభినందించారు.

పీసీపల్లి: జిల్లా స్థాయి క్రీడల్లో మండలానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. పలు విభాగాల్లో సత్తా చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులతో పాటు పీఈటీని హెచ్‌ఎం అంజనీ దేవి శుక్రవారం అభినందించారు.

బాల్‌బాడ్మింటన్ పోటీలకు చేవూరు విద్యార్థులు

గుడ్లూరు: రాష్ట్ర స్థాయి బాల్‌బాడ్మింటన్ పోటీలకు మండలంలోని చేవూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఉమ్మడి ప్రకాశం జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, పీఈటీ శివమ్మ శుక్రవారం తెలిపారు. సబ్ జూనియర్ విభాగంలో శివశంకర్, యశ్వంత్‌లు బాలుర జట్టుకు.. అఖిల బాలికల జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. వీరు ఆత్మకూరులో జరిగే రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ బాల్‌బాడ్మింటన్ పోటీల్లో పాల్గొంటాన్నారు.

కనిగిరి రూరల్: రాష్ట్ర స్థాయి బాల్ బాడ్మింటన్ పోటీలకు కనిగిరి మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. 14 విభాగంలో కిరణ్మయి, అండర్ 17 విభాగంలో తేజస్విని బాల్ బ్యాడ్మింటన్‌లో ప్రతిభ చాటి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడీ జాన్ తెలిపారు. శుక్రవారం ప్రిన్సిపాల్ వి.వి రమణయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

కనిగిరి రూరల్: ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి రబ్బీ పోటీలకు స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు ఎంపికయ్యారు. అండర్ 14 విభాగంలో నౌరిన్, లోహిత, సన, అండర్ 17 విభాగంలో నాగజ్యోతి, ప్రియాంక, షర్మిల ఎంపికై నట్లు పీడీ పి. సుశీల తెలిపారు. హెచ్‌ఎం కలువ విజయలక్ష్మి అభినందించారు.


నడిగడ్డ ఖలీద్


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు


బాల్‌బ్యాడ్మింటన్ కు ఎంపిక అయిన చేవూరు విద్యార్థులు

సంక్షిప్తంగా

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి

పీసీపల్లి: గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంయుక్త కార్యదర్శి కాసు ఆదిలక్ష్మీ తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ సెంటర్‌లో శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయాన్ని వైఎస్సార్ సెంటర్‌లో ఉన్న గదిలో కి మార్చారు. త్వరలో స్వీపరును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రంథపాలకులు షరీఫ్, బొర్రారెడ్డి, బాస్కర్ ఉన్నారు.

విద్యార్థులకు లైబ్రరీ పుస్తకాలివ్వాలి


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈఓ-2 బాలాజీ

టంగుటూరు: విద్యార్థులకు లైబ్రరీ పుస్తకాలిచ్చి రిజిస్టర్ నిర్వహించాలని ఎంఈఓ -2 తన్నీరు బాలాజీ ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని అనంతవరం పంచాయతీ పరిధిలోని కేసుపాలెం ఎంపీపీఎస్ పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నందున మధ్యాహ్న భోజనం నిర్వహించడానికి వీలునడటం లేదన్నారు.

విద్యార్థులను ఆదుకోవాలి


జేసీ, ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న ఎంపీపీ, పార్టీ అధ్యక్షుడు హుసేన్‌రెడ్డి, నాయకులు

పామూరు: మండల కేంద్రమైన పామూరులో బాలికల ఉన్నత పాఠశాల, బాలిక బీసీ హాస్టల్‌ను మంజూరు చేయించాలని ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి జేసీ కె.శ్రీనివాసులు, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఉన్నత పాఠశాలలో వెయ్యిమంది విద్యార్థులు చాలీచాలని గదులతో, తగినన్ని వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సింగిల్‌విండో కార్యాలయానికి స్థలం కేటాయించాలని సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, కోఆప్షన్ షేక్.నాయబ్‌రసూల్ విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ అల్లూరి రాగమ్మ, వైస్ ప్రెసిడెంట్ యాదాల వెంకట సాయికిరణ్, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయినికి సన్మానం


సన్మానం చేస్తున్న అధికారులు

కనిగిరి రూరల్: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జి. కేశవ కుమారిని శుక్రవారం మండలంలోని వాగుపల్లి పాఠశాలలో ఘనంగా సన్మానించారు. పాఠశాల హెచ్‌ఎం ఎస్‌కే ఖాదర్ బాష, విశ్రాంత హెచ్‌ఎం సానికొమ్ము ఆంజనేయులరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దాతల సాయం అభినందనీయం


పాఠశాలకు వాటర్‌ఫ్రిజ్, బీరువా అందజేస్తున్న దాతలు

సీఎస్‌పురం (పామూరు): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సాయం అభినందనీయమని నల్లమడుగుల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్‌యం అహ్మద్ అన్నారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన దాతలు రూ.35 వేలతో సమకూర్చిన కూలింగ్ వాటర్‌ఫ్రిజ్, బీరువా, నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను విద్యార్థులకు వారు పంపిణీ చేశారు. ఉపసర్పంచ్ ముడియాల నారాయణరెడ్డి, షేక్ హుస్సేన్, రామిరెడ్డి, సుబ్బరాయుడు, ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యాయురాలు అనురాధ, సీఆర్‌పీ మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక సాధికారతకు ప్రాధాన్యం


సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న పీడీ రవికుమార్

పామూరు: మహిళల ఆర్థిక సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇచ్చారని వైఎస్సార్ కేపీ డీఆర్‌డీఏ పీడీ తేళ్ల రవికుమార్ అన్నారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం యూనిట్లపై సమీక్ష నిర్వహించారు. ఏపీ కత్తి కల్యాణ్, ఏపీయం రజనీకుమారి, డీఎంజీ సుబ్రహ్మణ్యం, మండల సమాఖ్య, సీసీలు పాల్గొన్నారు.